

న్యూస్ బాక్స్

రామగుండంలో ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేయాలి



కేంద్ర మంత్రికి వినతిపత్రం ఇస్తున్న ఎంపీ

మందమర్రిటౌన్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): సింగరేణి పారిశ్రామిక ప్రాంతమైన రామగుండంలో ఎయిర్ పోర్టు ఏర్పాటు చేయాలని కేంద్ర సివిల్ ఏవియేషన్ మంత్రి రామ్మోహన్ నాయుడుకు గురువారం ఢిల్లీలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ వినతిపత్రం అందించారు. రామగుండం పరిసరాల్లో పెద్ద సంఖ్యలో పరిశ్రలు, సహజ వనరులు ఉన్నాయని తెలిపారు.

అక్రమ కట్టడాలను కూల్చివేయాలి

బెల్లంపల్లి, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): బెల్లంపల్లి బస్తీలో సీసీరోడ్లు, నాలాలను కబ్జా చేసి అక్రమ కట్టడాలను నిర్మిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని గురువారం మున్సిపల్ కమిషనర్‌కు కాంగ్రెస్ పార్టీ నాయకులు వినతిపత్రం అందించారు. నాలాలను, సీసీరోడ్డును కబ్జా చేసి నిర్మిస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మహ్మద్ గౌస్, శ్రీనివాస్, శంకరయ్య పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో కొర్రీలు

ధాన్యం అమ్ముకునేందుకు రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. తేమ ఎక్కువ ఉండడంతో కొనుగోలు కేంద్రాలు నిర్వాహకులు తూకం వేయడం లేదు. వాతావరణం చల్లగా ఉండడంతో ధాన్యం ఆరబెట్టినా తేమ తగ్గడం లేదు. దీంతో రైతులు ప్రైవేట్ వ్యాపారులకు విక్రయిస్తున్నారు.

- తేమ పేరుతో ధాన్యం తిప్పిపంపుతున్న నిర్వాహకులు
- వాతావరణ భయంతో ప్రైవేటు వైపు రైతుల మొగ్గు
- బోనస్ కోసం చూస్తే అసలుకే మోసం వస్తుందనే భావన
- జిల్లాలో నత్తనడకన ధాన్యం కొనుగోళ్లు



మంచిర్యాల, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినా రైతన్నకు తేమ నిబంధనలు శాపంగా మారాయి. జిల్లాలో సహకార సంఘాలు, స్వయం సహాయక సంఘాలు, డీసీఎంఎస్ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ధాన్యంలో తేమ శాతం అధికంగా ఉండడంతో కొనుగోళ్లు ముందుకు సాగడం లేదు. పెరిగిన చలి, మంచు కురుస్తుండటంతో ధాన్యంలో తేమ 17 నుంచి 24 శాతం వరకు ఉంటోంది. దీంతో ధాన్యాన్ని మళ్లీ అరబెట్టుకుని తీసుకురావాలని కేంద్రాల నిర్వాహకులు తిప్పి పంపుతున్నారు. ధాన్యంలో తేమ 14 నుంచి 17 శాతంలోపే ఉండాలని కొనుగోలు కేంద్రాల సిబ్బంది చెబుతున్నారు. దీంతో రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన కల్లాల్లోనే ధాన్యం ఆరబోస్తున్నారు. పొలాల్లో వరికోత యంత్రాల ద్వారా కోసిన ధాన్యాన్ని వెంటనే కేంద్రాలకు తరలించడంతో తేమ శాతం అధికంగా ఉంటుంది. దీనికి తోడు గడ్డి, తాలు ఉంటుందని, ఆరబెట్టి శుభ్రం చేసిన ధాన్యం తెస్తే ప్రభుత్వ ధర క్వింటాకు రూ.2320 తోపాటు బోనస్ రూ.500 ఇస్తామని అధికారులు చెబుతున్నారు.

ప్రైవేటు వైపు రైతుల మొగ్గు...

తేమ పేరుతో ధాన్యాన్ని కేంద్రాల సిబ్బంది కొనుగోలు చేయకపోవడంతో రైతులు ప్రైవేటు మార్కెట్ వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ప్రైవేటు వ్యాపారులు తేమ శాతంలో కొంతమేర వెసలుబాటు కల్పిస్తుండటం, ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరలకు కొంచెం అటుఇటుగా ప్రైవేటులోనూ లభిస్తుండటంతో రైతులు మొగ్గు చూపుతున్నారు. కొందరు రైస్‌మిల్లర్లు వ్యాపారుల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు తెలుస్తోంది. వాతావరణ భయంతో రైతులు ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముతున్నారు. తేమ 25 నుంచి 30 శాతంపైగా ఉండటంతో తడి ధాన్యం అమ్మితే తూకాల్లో కలిసి వస్తుందని, తేమశాతం తగ్గేవరకు ఉంటే నష్టపోతామన్న ఆలోచనతో రైతులు ప్రైవేటు వ్యాపారులకు విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. ఎండ లేకపోవడంతో ఆరబోసిన ధాన్యంలో తేమ శాతంలో మార్పు రావడంలేదు. కల్లాల వద్ద కాపలా ఉండడం, అకాల వర్షాలకు పంట కాపాడుకోవడం కష్టమని భావించిన రైతులు ప్రైవేట్ వ్యాపారులకు విక్రయిస్తున్నట్లు సమాచారం. మరోవైపు సన్నాలకు ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.500 బోనస్ ప్రకటించినప్పటికీ కొన్ని రకాల ధాన్యానికి బయటి మార్కెట్‌లోనే అధిక రేటు గిట్టుబాటు అవుతున్నందున వ్యాపారులకు పంటను విక్రయించే ఆలోచనతో రైతులు ఉన్నారు.

మిగితా 7లో

గిరిజన భూములను కాపాడాలి



తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందిస్తున్న నాయకులు

కాసిపేట, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): రొట్టెపల్లి పంచాయతీలో సాగు చేసుకుంటున్న గిరిజనుల భూములను కాపాడాలని గురువారం ఆదివాసీ సంఘాల నాయకులు తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఆదివాసీ సంఘం జిల్లా నాయకుడు పెంద్రం హన్మంతు మాట్లాడుతూ 20 ఏండ్లుగా భూములను సాగు చేసుకుంటూ జీవిస్తున్నామన్నారు. సాగు భూములను ప్రభుత్వం తీసుకోవడం వల్ల గిరిజనుల కుటుంబాలు రోడ్డు పాలవుతాయన్నారు. గిరిజనులకే భూములు చెందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సాగు భూముల్లో పాతిన హద్దు రాళ్లను తొలగించాలన్నారు. ఆడె జంగు, సంద్ర భూమయ్య, వెడ్మ కిషన్, టేకం భగవంతరావు, కొమ్ముల బాపు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

అవగాహన పోస్టర్ల విడుదల



పోస్టర్లను విడుదల చేస్తున్న డీఎంహెచ్‌వో హరీష్‌రాజ్

మంచిర్యాల కలెక్టరేట్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): డీఎంహెచ్‌వో కార్యాలయంలో గురువారం కుటుంబ సంక్షేమ కార్యక్రమాల అవగాహన పోస్టర్లను డీఎంహెచ్‌వో హరీష్‌రాజ్ విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ డిసెంబరు 4 వరకు జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుల సహకారంతో వైద్య సిబ్బంది, ఆశాలు కుటుంబ సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. కుటుంబ నియంత్రణ పద్ధతులపై ప్రజలకు వివరించాలన్నారు. అవగాహన అనంతరం కుటుంబ నియంత్రణ శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. ఆరోగ్య, ఆశా కార్యకర్తలు ఇంటింటికి తిరిగి అర్హులైన దంపతులను గుర్తించి కుటుంబ నియంత్రణ గురించి వివరించాలన్నారు. డాక్టర్లు సుధాకర్‌నాయక్,అనిత, ప్రసాద్, కృపాబాయి, కాంతారావు, పద్మ, వెంకటేశ్వర్, దామోదర్ పాల్గొన్నారు.

కేజీబీవీ సిబ్బందికి మినిమం టైం స్కేల్ ఇవ్వాలి



తాండూర్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న కేజీబీవీ ఉద్యోగులు

తాండూర్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం కేజీబీవీ సిబ్బందికి మినిమం టైం స్కేల్ ఇవ్వాలని టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో గురువారం కేజీబీవీ పాఠశాలలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కేజీబీవీ రాష్ట్ర కార్యదర్శి సుమనచైతన్య మాట్లాడుతూ కేజీబీవీ ఉద్యోగులతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెట్టిచాకిరి చేయిస్తున్నాయని, కనీస వేతనాలు అమలు చేయడం లేదన్నారు. కనీస వేతనం అమలు చేయాలని, రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా సౌకర్యాలు కల్పించాలన్నారు.

అపరాల సాగుపై.. ఆసక్తి కరువు..

- వాణిజ్య పంటలవైపు రైతుల చూపు
- ఏటేటా తగ్గుతున్న పప్పుదినుసుల సాగు

6



మహిళల ఆర్థిక బలోపేతమే లక్ష్యం..

- నూతన స్వయం సహాయక సంఘాల ఏర్పాటు
- ఇక ప్రతీ మహిళకు సంఘంలో సభ్యత్వం
- రూ. 10 లక్షల బీమా సౌకర్యం
- డిసెంబరు 9వరకు స్పెషల్ డ్రైవ్
- నూతన సభ్యులకు బొట్టు పెట్టి ఆహ్వానం

7



సమావేశమైన మహిళలు

జనజీవన స్రవంతిలో కలిస్తే ఆదుకుంటాం



కుటుంబ సభ్యులకు సరుకులు అందిస్తున్న ఏసీపీ

కోటపల్లి, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): మావోయిస్టు సభ్యులు జన జీవన స్రవంతిలో కలిస్తే ఆదుకుంటామని జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్‌లు అన్నారు. గురువారం పారుపెల్లిలో మావోయిస్టు సభ్యుడు ఆత్రం లచ్చన్న కుటుంబ సభ్యులను కలిశారు. ఆత్రం లచ్చన్న 60 సంవత్సరాల క్రితం మావోయిస్టులో చేరగా ఇప్పటికి ఆయన ఆరోగ్య పరిస్థితి బాగుండకపోవచ్చని అభిప్రాయపడ్డారు. లచ్చన్న లొంగిపోతే రూ.10 లక్షల రివార్డుతో పాటు 5 ఎకరాల భూమి, ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తామని పేర్కొన్నారు. ఎలాంటి కేసులు పెట్టమని, గతంలో ఉన్న కేసులు కొట్టివేస్తామన్నారు. అనంతరం వారికి సరుకులు, దుస్తులు అందించారు. రూరల్ సీఐ సుధాకర్, ఎస్‌ఐ రాజేందర్, పోలీసులు పాల్గొన్నారు.

హోంగార్డుల సమస్యలు పరిష్కరించాలి



శాంతియుత దీక్ష చేస్తున్న నారాయణ

బెల్లంపల్లి, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): హోంగార్డుల సమస్యలను పరిష్కరించాలని గురువారం హోంగార్డు జేఏసీ చైర్మన్ సకినాల నారాయణ పట్టణంలోని రడగంబాల బస్తీలోని ఆయన నివాసంలో శాంతియుత దీక్ష చేపట్టారు. పీవోపీతో తయారు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేశారు. ఆయన మాట్లాడుతూ హోంగార్డులను పర్మనెంటు చేయాలని, చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. తొలగించిన హోంగార్డులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. హోంగార్డుల ఉద్యోగ వయోపరిమితి 65 సంవత్సరాలకు పెంచాలని కోరారు. ఈ దీక్ష డిసెంబరు 6 వరకు చేపడతానని పేర్కొన్నారు.

అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠినచర్యలు



కర్జీలో ఇసుక క్వారీ వద్ద వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్

నెన్నెల, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా ఇసుక రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇసుక రీచ్‌ల నుంచి ఆన్‌లైన్ ద్వారా అధికారికంగా ఇసుక రవాణా చేయాలన్నారు. మండలంలోని కర్జీ ఇసుక రీచ్‌ను గురువారం కలెక్టర్ సందర్శించారు. ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల పత్రాలు, ఆన్‌లైన్‌లో బుక్ చేసిన వివరాలను పరిశీలించారు. క్వారీలో ఎంత లోతు వరకు ఇసుక తవ్వుతున్నారు.. రోజుకు ఎంత ఇసుక, ఎక్కడెక్కడికి తరలిస్తున్నారో అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

గొల్లపల్లి, నెన్నెలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ కుమార్ దీపక్ తనిఖీ చేశారు. సన్నం, దొడ్డు రకాల ధాన్యాన్ని వేర్వేరుగా కొనుగోలు చేయాలని సూచించారు. సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం రూ.500ల బోనస్ అందజేస్తోందన్నారు. సన్నరకం ధాన్యాన్ని గుర్తించి ఏఈవోలు ధ్రువీకరణ పత్రాలు జారీ చేయా లన్నారు. కొనుగోలు చేసిన వెంటనే వివరాలను ట్యాబ్‌లో నమోదు చేయాలన్నారు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకు వచ్చేటపుడు 17 శాతానికి తక్కువ తేమ ఉండే విధంగా ఆరబెట్టి తేవాలని సూచించారు. అనంతరం గొల్లపల్లిలో మండల పరిషత్తు పాఠశాలను తనిఖీ చేశారు. వంటశాల, పరిసరాలను, రిజిష్టర్లు పరిశీలించారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం ఇవ్వాలని, శుద్ధ మైన తాగునీరు పిల్లలకు అందుబాటులో ఉంచాల న్నారు. తహసీల్దార్ సబ్బ రమేష్ ఉన్నారు.

మూడు రోజుల్లో రైతుల ఖాతాల్లో జమ

మంచిర్యాల కలెక్టరేట్ (ఆంధ్రజ్యోతి): కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో మూడు రోజుల్లో నగదు జమ చేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో నగదు జమ అయిన రైతులు కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నామన్నారు. సన్నరంకు మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ అదనంగా ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలన్నారు. అదనపు కలెక్టర్ మోతిలాల్, జిల్లా పౌరసరఫరా అధికారి బ్రహ్మారావు, మేనేజర్ శ్రీకల, రమేష్, రైతులు పాల్గొన్నారు.

గుండెపోటుతో పదేళ్ల చిన్నారి మృతి



సమన్విత (ఫైల్)

జన్నారం, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రోటి గూడ గ్రామంలో గురువారం పదేళ్ల చిన్నారి గుండె పోటుతో మృతి చెందింది. రోటి గూడకు చెందిన దిగుట్ల నాగరాజు-అనూష దంప తులకు కుమారుడు, కుమార్తె సమన్విత (10) ఉన్నారు. సమన్విత జన్నారంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో 4వ తరగతి చదువుతోంది. గురువారం ఉదయం సమన్విత బ్రష్ చేసుకుంటూ ఉండగా ఒక్కసారిగా గుండెల్లో నొప్పిగా ఉందని కుప్పకూలింది. గమనించిన తల్లిదండ్రులు వెంటనే మండల కేంద్రంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే గుండెపోటుతో మృతి చెందినట్లు తెలిపారు.

కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

మందమర్రిరూరల్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): బొక్కల గుట్ట, సారంగపల్లి, పొన్నారం గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం అదనపు కలెక్టర్ మోతిలాల్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని, దళారులకు విక్రయించి మోసపోవద్దన్నారు. సన్నరకం వడ్లకు ప్రభుత్వం రూ. 500 బోనస్ ఇస్తుందన్నారు. ఏవో కిరణ్మయి, ఏఈవోలు ముత్యం తిరుపతి, కనకరాజు, రైతులు పాల్గొన్నారు.

డీసీపీని కలిసిన పోక్సో కోర్టు స్పెషల్ పీపీ

మంచిర్యాల అర్బన్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్‌ను జిల్లా పోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏ.రాంబాబ్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. జిల్లాలో చిన్నపిల్లలు, బాలికలు, మహిళలపై వేధింపులపై చర్చించారు. న్యాయవాదులు రాజలింగు మోతె, కాగితపు సునీల్‌కుమార్ ఉన్నారు.

PUBLIC NOTICE

IN THE COURT OF THE HON'BLE CHAIRMAN, MOTOR VEHICLE ACCIDENT CLAIMS TRIBUNAL-CUM-PRL. DISTRICT JUDGE JAGTIAL

IA. No. 1213 of 2024 in O.P. No. 44 of 2024

Between:

Gandla Lingaiah @ Gandla Linganna ...Petitioner.

And

Nakka Ganesh and others. ...Respondents.

To,

R1. Nakka Ganesh, S/o Gangaiah @ Ganganna, aged 23 years, Occ: Indian Army Jawan, GD-21919856L, R/o Dharmaraopet Village of Dandepalli Mandal (Rider of Bullet Motorcycle bearing No.DL-25-N-7611)

R2. Paramjeet Singh, S/o Rajender Singh, aged 40 years, Occ: Business, R/o H.No.3, Delhi Cant, Inderpuri, Gujranwala Town, Part-II, New Delhi- 1100009 (Owner of Bullet Motorcycle bearing No.DL-25-N-7611)

Where as the above petitioners filed above MV O.P U/S 166(1) a of M.V act.Please take notice that the above O.P is stands posted to 21-01-2025 for your appearance and counter, and in case your failure to appear by person or through an advocate on the said date at 10.30 am before the court mentioned above. The matter will be heard and determined in accordance with laws.

(by order of the Court)

Sd/- **P. Janardhan Reddy**
G.Madhukar,
Advocates.
Jagtial, Cell: 9440640003

PUBLIC NOTICE

IN THE COURT OF THE HON'BLE CHAIRMAN, MOTOR VEHICLE ACCIDENT CLAIMS TRIBUNAL-CUM-PRL, DISTRICT JUDGE JAGTIAL

IA. No. 1212 of 2024 in O.P. No. 43 of 2024

Between:

Gandla Sunitha ..Petitioner.

And

Nakka Ganesh and others. ...Respondents.

To,

R1. Nakka Ganesh, S/o. Gangaiah @ Ganganna, aged: 23 years, Occ: Indian Army Jawan, GD-21919856L, R/o. Dharmaraopet Village of Dandepalli Mandal (Rider of Bullet Motorcycle bearing No.DL-25-N-7611)

R2. Paramjeet Singh S/o. Rajender Singh, aged: 40 years, Occ: Business, R/o. H.No.3, Delhi Cant, Inderpuri, Gujranwala Town, Part-II, New Delhi- 1100009 (Owner of Bullet Motorcycle bearing No.DL-25-N-7611)

Where as the above petitioners filed above MV O.P U/S 166(1) a of M.V act. Please take notice that the above O.P is stands posted to 21-01-2025 for your appearance and counter, and in case your failure to appear by person or through an advocate on the said date at 10.30 am before the court mentioned above. The matter will be heard and determined in accordance with laws.

(by order of the Court)

Sd/- **P. Janardhan Reddy**
G.Madhukar,
Advocates.
Jagtial, Cell: 9440640003

బహుజనుల ఆశాజ్యోతి మహాత్మాజ్యోతిరావు పూలే



చెన్నూరులో పూలే విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు, బెల్లంపల్లిలో పూలే చిత్రపటం వద్ద నివాళి

చెన్నూరు, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో గురువారం మహాత్మా జ్యోతిరావుపూలే వర్ధంతిని నిర్వహించారు. చౌరస్తా వద్ద గల పూలే విగ్రహానికి మున్సిపల్ వైస్ చైర్మన్ నవాజుద్దీన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

గర్మిళ్ల, (ఆంధ్రజ్యోతి): బహుజనుల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని బార్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పూలే సమాజ అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. న్యాయవాదులు పాల్గొన్నారు.

మంచిర్యాల కలెక్టరేట్, (ఆంధ్రజ్యోతి): మహాత్మాజ్యోతి రావు పూలే వర్ధంతిని సత్య ప్రచారక్ సమాజ్ నాయకులు నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు. దేవి పోచన్న, లక్ష్మణ్, విశ్వం, కనకరాజు, సత్యనారాయణ, రాజు, పాల్గొన్నారు.

బెల్లంపల్లి, (ఆంధ్రజ్యోతి): అంబేద్కర్ చౌరస్తా వద్ద మహాత్మాజ్యోతిరావు పూలే వర్ధంతిని దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణాధ్యక్షుడు కుంబాల రాజేష్, ప్రధాన కార్యదర్శి రత్నం ఐలయ్య, రామునాయక్, ప్రశాంత్, రవి, శీను, రంజిత్, బానేష్, పాల్గొన్నారు.

మందమర్రిటౌన్, (ఆంధ్రజ్యోతి): పట్టణంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని బీసీ కుల సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి దివ్యాంగుల సంఘం జాతీయ నాయకుడు పెద్దపల్లి సత్యనారాయణ, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యాభివృద్ధికి, మహిళల హక్కుల కోసం పూలే చేసిన సేవలను కొనియాడారు. సొత్కు సుదర్శన్, గజెల్లి లక్ష్మణ్, రాజేంద్ర ప్రసాద్, దుర్గరాజ్, అంజయ్య, శ్రీనివాస్, పాల్గొన్నారు.

భీమారం, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం నాయకులు పూలే వర్ధంతిని నిర్వహించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము అశోక్ యాదవ్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తిరుపతియాదవ్, సుధాకర్‌యాదవ్, సాగర్, సుదాకర్, కళ్యాణ్, వంశీ, లక్ష్మణ్, శంకర్ పాల్గొన్నారు.

జన్నారం, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం నాయకులు పూలే వర్ధంతిని నిర్వహించారు. మండల అధ్యక్షుడు గూడ అశోక్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నరసింహులు, చంద్రయ్య, నర్సయ్య, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి
ముగ్గురికి తీవ్ర గాయాలు

సిర్పూర్(యు), నవంబరు 28(ఆంధ్రజ్యోతి): మండలంలోని సేవా దాస్‌నగర్ వద్ద ఎదురెదురుగా వస్తున్న రెండు బైక్‌లు ఢీకొన్నాయి. ఈ సంఘటనలో లింగాపూర్ మండలంలోని పిట్టగూడకు చెందిన మరప సంభు(40) అక్కడికక్కడే మృతిచెందగా, ఆదే గ్రామానికి చెందిన ఆడ చందు, తుమ్మిగూడకు చెందిన చిత్రం ప్రసాద్, చిత్రం గణేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం రిమ్స్‌కు తరలించారు. సంఘటన స్థలాన్ని ఎస్‌ఐ రామకృష్ణారావ్ సందర్శించి వివరాలు సేకరించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ రామకృష్ణారావ్ తెలిపారు. సంఘటన స్థలాన్ని డీఎస్పీ కరుణకర్, జైనూర్ మార్కెట్ కమిటీచైర్మన్ కుడ్మెతవిశ్వనాథ్, జైనూర్ సీఐరమేష్ సందర్శించారు.

దొంగతనం కేసులో నిందితుడి అరెస్టు

కాసిపేట, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): ముత్యంపల్లికి చెందిన బోడ కుంట శ్యాంసుందర్ ఇంట్లో దొంగతనానికి పాల్పడిన నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. గురువారం విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈ నెల 27న శ్యాంసుందర్ ఇంట్లో లేని సమయంలో ఇంటి పక్కన ఉండే దాడి సాయి తేజ బీరువాను పగులగొట్టి రూ.80 వేలు దొంగలించాడు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టగా గురువారం సోమగూడెం చౌరస్తా వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న సాయితేజను పట్టుకుని విచారించగా దొంగతనం ఒప్పుకున్నాడన్నారు. మొబైల్ ఫోన్, నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు.

అడవి పందిని హతమార్చిన వేటగాళ్లు అరెస్టు

వేమనపల్లి, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): ఒడ్డుగూడెం శివారు మత్తడి వాగు సమీపంలో అడవి పందిని వేటాడి చంపిన ఇద్దరు వేటగాళ్లను గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు కుష్నపల్లి ఎఫ్ఆర్‌వో దయాకర్ తెలిపారు. వాగు సమీపంలో అడవి పందిని హతమార్చారనే సమాచారంతో అటవీ సిబ్బంది సంఘటన స్థలానికి వెళ్లి నిందితులు ఆత్రం బాపు, కుడిమేత లచ్చన్నలను అదుపులోకి తీసుకున్నామన్నారు. మరి కొందరు పారిపోయారన్నారు. వేటగాళ్లతో పాటు అడవి పంది మాంసాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు.

షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

జైనూర్, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని సోను పటేల్ గూడకు చెందిన మేస్రం నాగోరావ్ ఇంట్లో బుధవారం రాత్రి షాట్‌సర్క్యూట్ జరిగింది. ఈ ప్రమాదంలో ఇల్లు కొంత వరకు దగ్ధం కాగా ఇంట్లో ఉన్న సామగ్రి, రూ.20 వేల నగదు కలిపోయిందని బాధిత కుటుంబసభ్యులు సమదుర్ బాయి, మేస్రాం తుకారం తెలిపారు. సంఘటన స్థలాన్ని ఇన్‌చార్జీ తహసీల్దార్ బీర్షావ్ సందర్శించారు.

మతిస్థిమితం లేని మహిళ హల్‌చల్

బెల్లంపల్లి, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కాల్‌టెక్స్, రైల్వే స్టేషన్ ఏరియాల్లో మతిస్థిమితం లేని ఓ మహిళ గురువారం హల్‌చల్ చేసింది. చేతిలో బ్యాగు పట్టుకుని ముఖానికి తెల్లటి రంగు పూసుకుని కాల్‌టెక్స్ ఏరియాలోని పలు దుకాణాల్లో బైఠాయించింది. దుకాణాల యజమానులతో ఏదేదో మాట్లాడుతూ వాగ్వాదానికి దిగింది. గంటల తరబడి దుకాణాల లోపల ఉండడంతో వ్యాపారులు ఇబ్బందులు పడ్డారు. ప్రధాన రహదారిపై ద్విచక్ర వాహనదారుల పైకి వెళ్లి ప్రమాదానికి గురి చేసేలా ప్రవర్తించింది. పలువురు డయల్ 100కు సమాచారం ఇవ్వగా పోలీసులు ఆటోలో రైల్వేస్టేషన్ ప్రాంతంలో వదిలిపెట్టారు.

కారు ఆటో ఢీ... పలువురికి తీవ్ర గాయాలు

వెల్గటూర్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): వెల్గటూర్ మండలం స్తంభంపల్లి, పాషిగామ గ్రామాల మధ్యన వరంగల్- రాయపట్నం రాష్ట్ర రహదారిపై గురువారం కారు, ఆటో ఢీ కొన్న సంఘటనలో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. ఎదురెదురుగా వస్తున్న కారు, ఆటో ఢీకొన్నాయి. ఈ సంఘటనలో ఆటో నుజ్జు నుజ్జు అయింది. ఆటోలో ప్రయాణిస్తున్న లక్షెట్టిపేట మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన ఇందారపు కిరణ్, మేడి శ్రీధర్, మేడి సతీష్, గోపతి కిషోర్ లకు తీవ్ర గాయాలయ్యాయి. హుటాహుటిన క్షతగాత్రులను అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు.

పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన డీసీపీ



పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న డీసీపీ భాస్కర్

కన్నెపల్లి, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): కన్నెపల్లి పోలీస్‌స్టేషన్‌ను గురువారం మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఆకస్మికంగా తనిఖీచేశారు. ఆయనకు ఎస్‌ఐ గంగారం మొక్కను అందజేసి స్వాగతం పలికారు. డీసీపీ రికార్డులను పరిశీలించారు. అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని సూచించారు. డయల్ 100 ఫిర్యాదులపై వేగంగా స్పందించాలన్నారు. నూతన పోలీస్‌స్టేషన్ భవన నిర్మాణాన్ని పరిశీలించారు. ఏసీపీ రవికుమార్, సీఐ కుమారస్వామి, ఎస్‌ఐ గంగారం ఉన్నారు.

అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కుపాదం మోపాలి

భీమిని, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కుపాదం మోపాలని డీసీపీ భాస్కర్ అన్నారు. గురువారం పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. ప్రతీ సోమవారం ప్రజాఫిర్యాదుల విభాగంలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, గ్రామాల్లో సీసీ కెమరాలను ఏర్పాటు చేసి పనిచేసేలా చూడాలన్నారు. గుడుంబా నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలన్నారు. పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను పరిశీలించారు. ఏసీపీ రవికుమార్, తాండూరు సీఐ కుమార స్వామి, ఎస్సై విజయ్ కుమార్ లు ఉన్నారు.

పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన ఏసీపీ

చెన్నూరు, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): చెన్నూరు పోలీస్‌స్టేషన్‌ను గురువారం జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. దర్యాప్తు జరిగిన కేసుల ప్రస్తుత స్థితిగతులపై ఆరా తీశారు. విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని, డయల్ 100 ఫిర్యాదులపై వేగంగా స్పందించాలని సూచించారు.

విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

వేమనపల్లి, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): నీల్వాయిలోని కస్తూర్బా విద్యార్థినులకు, వేమనపల్లిలోని గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు గురువారం జెడ్పీటీసీ ఆర్. సంతోష్‌కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాబీర్ ఆలీ దుప్పట్లు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ బెల్లంపల్లికి చెందిన దివంగత తోడె వంశీకృష్ణరెడ్డి జ్ఞాపకార్థం అమెరికాలో ఉంటున్న ఆయన సోదరుడు తోడె వెంకటకృష్ణరెడ్డి పంపిన డబ్బులతో దుప్పట్లను కొనుగోలు చేసి అందించామని తెలిపారు. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు సమ్మయ్య, మాజీ సర్పంచు గాలి మధు, కాంగ్రెస్ నాయకులు దుర్గయ్య, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డాటా ఎంట్రీని పరిశీలించిన జడ్పీ సీఈవో

కన్నెపల్లి, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): కన్నెపల్లి ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డాటా ఎంట్రీని గురువారం జెడ్పీ సీఈవో గణపతి పరిశీలించారు. ఎలాంటి పొరపాట్లు తప్పులు లేకుండా ఆన్‌లైన్‌లో వివరాలను నమోదు చేయాలని సూచించారు. రోజుకు కనీసం 30 నుంచి 40 కుటుంబాల డాటా ఎంట్రీ చేయాలని పేర్కొన్నారు. ఆయన వెంట అధికారులు ఉన్నారు.

కోటపల్లి, (ఆంధ్రజ్యోతి) : సమగ్ర కుటుంబ సర్వేకు సంబంధించి ఆన్‌లైన్ డాటా ఎంట్రీ ప్రక్రియను జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు పరిశీలించారు. డాటా ఎంట్రీకి సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎంపీడీవో సత్యనారాయణ, ఏపీఓ బాలయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

అపరాల సాగుపై.. ఆసక్తి కరువు..

● వాణిజ్య పంటలవైపు రైతుల చూపు ● ఏటేటా తగ్గుతున్న పప్పుదినుసుల సాగు



రైతులు సాగు చేస్తున్న కంది పంట

బెజ్జూరు, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): పత్తి, వరి, మొక్కజొన్న తదితర పంటల సాగుకే రైతులు ప్రాధాన్యం ఇస్తున్నారు. అపరాల సాగుపై పూర్తిగా విముఖత చూపుతున్నారు. సాగు లేక ఉత్పత్తి తగ్గుతోంది. దీంతో మార్కెట్ పప్పుల ధరలు ఆకాశన్నంటుతున్నాయి. మద్దతు ధరను కేంద్ర ప్రభుత్వం పెంచినా ఈ వానాకాలంలో సాగువిస్తీర్ణం పెరగలేదు. మరో రెండు నెలలైతేగాని కొత్తపంట చేతికొచ్చే పరిస్థితి లేదు. జిల్లాలో 4లక్షల ఎకరాల సాగు విస్తీర్ణం ఉంటే కేవలం 7,200ఎకరాల్లో మాత్రమే పప్పు దినుసులు పండిస్తున్నారు. ఇరవైఏళ్ల క్రితం 20వేల ఎకరాల్లో అవసరాలు సాగయ్యేవి. ఇప్పుడు రైతులు కనీసం ఆసక్తి చూపడం లేదు.

కనిపించే కంది కాస్తే..

మినుము, పెసరలతో పోల్చితే కంది సాగుకు కొంత రైతులు ఆసక్తి చూపుతున్నారు. అదీ ఇంటి అవసరాల కోసమే వేస్తున్నారు. ప్రత్యేక వ్యవసాయ క్షేత్రంలో కాకుండా పత్తి, మొక్కజొన్న ఇతర వాటిల్లో అంతర పంటగా సాగుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. పంటచేతికి రాగానే ఏడాది ఆహార అవసరాల కోసం దాచుకోవడమే తప్ప మార్కెట్‌లో విక్రయించే పరిస్థితి లేదు. దీంతో ఇతర ప్రాంతాల నుంచి కంది భారీగా సరఫరా అవుతోంది. రైతులు అధికంగా వాణిజ్య పంటలవైపు మొగ్గు చూపడమే కారణమని తెలుస్తోంది. జిల్లాలో అధికంగా అటవీ విస్తీర్ణం కలిగి ఉండటం మూలంగా ఎక్కువగా అడవి పందుల బెడద కూడా కారణమవుతోంది. పప్పు దినుసుల సాగుకు పురుగుల బెడద ఎక్కువ కావడం, దీనికి తోడు మందుల వాడకం కూడా విపరీతంగా పెరగడం వల్ల సాగులో దిగుబడి తగ్గడం మూలంగా పెట్టుబులు కూడా రాని పరిస్థితులు ఉన్నాయి. దీంతో రైతులు వాణిజ్యపంటలైన పత్తి, తదితర పంటల సాగుపై దృష్టిసారిస్తున్నారు. దీంతో జిల్లాలో పప్పు దినుసుల సాగుపై ప్రభావం పడుతోంది. వానాకాలంలో కంది జిల్లాలో 26వేల ఎకరాల్లో సాగు లవుతున్నట్లు అధికారులు తెలుపుతున్నారు. వానాకాలం అనంతరం అరుతడి కింద శనగ 6500ఎకరాలు, కందులు 85ఎకరాలు, పెసర్లు 550ఎకరాలు, మినుములు కేవలం 50ఎకరాల్లో మాత్రమే సాగు అవుతున్నట్లు వ్యవసాయ శాఖ అంచనా వేసింది.

మద్దతు పెరిగినా అంతే..

ఇదివరకు పెసర్లు క్వింటాకు రూ.8558ఉంటే ప్రస్తుతం రూ.9382, కందులకు రూ.7000నుంచి రూ.7400, మినుములు రూ.6980నుంచిరూ.7400కి కేంద్ర ప్రభుత్వం ధర పెంచింది. కేంద్ర ఆహార భద్రత పథకం ద్వారా విత్తనాలు, ఎరువులు, పరికరాలు రాయితీపై అందిస్తోంది. అయినప్పటికీ సాగులో మార్పు రాలేదు. అవసరం మేరకు ఉత్పత్తి లేక కిలో పప్పు ధరలు రూ.120నుంచి రూ.180వరకు పెరిగిపోయాయి. సామాన్యుడికి పప్పులు అందుబాటులో లేకుండా పోతున్నాయి. దీన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్రం మద్దతు ధర పెంచినా రైతుల్లు పెద్దగా ఆసక్తి చూడం లేదు.

సోయాతో దెబ్బ..

పదిహేనేళ్ల క్రితం అరుతడిలో పప్పులు పండించే రైతులంతా సోయాబీన్‌కే మొగ్గుచూపారు. పెట్టుబడి, కాలవ్యవది తక్కువ. చీడపీడల సమస్య లేకపోవడం, దిగుబడి పెరగడంతో సోయా విస్తీర్ణాన్ని పెంచుతూ రైతులు అపరాల సాగును తగ్గించారు. కాలక్రమేణా సోయాలో దిగుబడి తగ్గడంతో ప్రస్తుతం మక్కవైపు మల్లుతున్నారు. కానీ అపరాల సాగువైపు ఆసక్తి చూపడం లేదు. ఇక జిల్లాలో ఇప్పుడు మాత్రం అధికంగా రైతులు పత్తివైపు మొగ్గుచూపుతున్నారు.

కేంద్రమంత్రిని కలిసిన ఎమ్మెల్యే

కాగజ్‌నగర్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): కేంద్రరవాణాశాఖ మంత్రి నితిన్‌గడ్కరిని గురువారం ఆయననివాసంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు కలిశారు. ఈ సందర్భంగా వివిధ నియోజకవర్గాల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మంత్రిని కలిసిన వారిలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు ఉన్నారు.

ఎన్నికలు నిర్వహించాలి

కాగజ్‌నగర్, నవంబరు 28 (ఆంధ్ర జ్యోతి): సిర్పూరు పేపర్ మిల్లులో ట్రేడ్ యూనియన్ ఎన్నికలు వెంటనే నిర్వహించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో డీసీఎల్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ హరికృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు కూశన్న రాజన్న మాట్లాడుతూ ఎస్పీఎంలో ఎన్నికల నిర్వహణపై ఇప్పటికే జాప్యం జరిగిందన్నారు.

మెనూ ప్రకారం భోజనం పెట్టాలి

సిర్పూర్(టి),నవంబరు 28(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు మెనూప్రకారం భోజన పెట్టాలని ఎంపీడీవో సత్యనారాయణ అన్నారు. గురువారం మండలంలోని సాంఘిక సంక్షేమబాలికల, బాలురవసతిగృహాలను సందర్శించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.

జైనూర్: విద్యార్థుల ఆరోగ్యంపట్ల ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని జైనూర్ ఇన్‌చార్జీ తహసీల్దార్ ఆడబీర్షావ్ అన్నారు. స్థానిక బాలికల ఆశ్రమోన్నత పాఠశాలను గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు పట్టిక, సరుకులను పరిశీలించారు.

వాహనాల తనిఖీ

దహెగాం/బెజ్జూరు, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): దహెగాం,బెజ్జూరు మండలాల్లో ఎస్సైరాజు, ఎస్సై ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం వాహనాల తనిఖీ చేపట్టారు. వాహన పత్రాలులేని వారికి జరిమానా విధించారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టును నిర్వహించారు. హెల్మెట్ ధరించాలన్నారు.

ఆలయ జెండా ఆవిష్కరణ

కౌటాల, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని స్వయంభు కంకాలమ్మ కేతేశ్వరస్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా గురువారం ఆలయప్రాంగణంలో బీజేపీజిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్,జెండాను ఆవిష్కరించారు. అనంతరం ధ్వజారోహణ, పూజలు నిర్వహించి, కంకాలమ్మ ఆలయ 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

గోలేటికి ఆర్టీసీ బస్సు

రెబ్బెన, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): గోలేటి- మంచిర్యాల మధ్య ఆర్టీసీ బస్సుసేవలను బెల్లంపల్లి ఏరియా జీఎం ఎం శ్రీనివాస్ ఆర్టీసీ అధికారులతో కలిసి గురువారం ప్రారంభించారు. సింగరేణిఉద్యోగుల అభ్యర్థన మేరకు ఈబస్సు సౌకర్యం కల్పించినట్లు తెలిపారు.

విద్యతోనే అభివృద్ధి

జైనూర్, నవంబరు28 (ఆంధ్రజ్యోతి): విద్యతోనే ఆదివాసుల అభివృద్ధి సాధ్యపడు తుందని డీఎస్పీ కరుణాకర్ అన్నారు. మండలంలోని మార్లావాయి గ్రామాన్ని గురువారం డీఎస్పీ సందర్శించి పాక్షిక అంధత్వం కలిగిన విద్యార్థి ఆత్రం ప్రభాకర్‌కు మాగ్నిఫైడ్ గ్లాస్ సెట్, పోటీపరీక్షలకు ఉపయోగపడే స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. డీఎస్పీ మాట్లాడుతూ కంటిచూపు కోల్పోయిన ప్రభాకర్ పట్టుదలతో చదివినప్పటికీ డీఎస్సీలో కొద్దిమార్కులతో ఉద్యోగం కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. ధైర్యం కోల్పోకుండా మళ్లీ పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలని కోరారు.

వామ్మో.. చలి



ఆసిఫాబాద్‌లో చలికి మంట కాగుతున్న యువకులు

ఆసిఫాబాద్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో గురువారం సిర్పూర్ (యు) మండలంలో రాష్ట్రంలోనే అత్యల్పంగా 8.7డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. తిర్యాణిమండలంలో 9.4 డిగ్రీలు, కెరమెరిలో 10.4డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

మంచిర్యాల/ మందమర్రిటౌన్:జన్నారం మండలం తపాలా పూర్‌లో 11.5డిగ్రీలు నమోదుకాగా హాజీపూర్ మండలం ర్యాలీ గడ్‌పూర్‌లో 12.5, జన్నారం మండల కేంద్రంలో12.6, కోటపల్లి మండలంలోని దేవులవాడలో12.7,కన్నెపల్లిలో 13.1డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉష్ణోగ్రతలు తగ్గడంతో ఉన్ని దుస్తులు, మాస్కులను ధరిస్తున్నారు. సాయంత్రం 5గంటలకేచలితీవ్రత ఉంటుండడంతో వృద్ధులు, పిల్లలు వణికిపోతున్నారు.రాత్రి సమయంలో ఎవరూబయటకు రావడంలేదు.

ఎమ్మెల్యే వ్యాఖ్యలను ఖండిస్తున్నాం: సిడాం గణపతి



మాట్లాడుతున్న సిడాం గణపతి

కాగజ్‌నగర్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): వాంకిడి గిరిజన ఆశ్రమపాఠశాల విద్యార్థిని శైలజ మృతి విషయంలో ఎమ్మెల్యే హరీష్‌బాబు, మంత్రి సీతక్కను రాజీనామా చేయాలనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని జడ్పీమాజీఛైర్మన్ సిడాం గణపతి పేర్కొన్నారు. గురువారం స్థానికంగా ఆయన మాట్లాడారు. విద్యార్థిని కుటుంబాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకుంటుందన్నారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ఇంటికి సంబంధించిన ప్రొసిడింగ్‌ను ఎమ్మెల్సీ దండేవిఠల్, డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్ ఆధ్వర్యంలో బాధితులకు అందజేసినట్లు తెలిపారు. మంత్రిపైచేసిన వ్యాఖ్యాలను వెంటనే వెనక్కితీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆదివాసీ కొలవార్‌సేవాసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుర్స రంగయ్య, కొలవార్ సేవాసంఘం రాష్ట్రసహాయ కార్యదర్శి తుమ్మడిఆశోక్, ఆదివాసీనాయకులు నేర్పలిలక్ష్మణ్, సంతోష్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు మాజీకౌన్సిలర్ షబ్బీర్ హుస్సేన్, మాజీ ఎంపీపీ సదాశివ్, నాయకులున్నారు.

కౌటాల: మంత్రిసీతక్కపై ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబుచేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు కొలావార్ సం ఘం నాయకుడు బాపు పేర్కొన్నారు. గురువారం స్థాని కంగా ఆయన మాట్లాడుతూ సీతక్కఆదివాసీ మహిళా మంత్రి అని ఓర్వలేక ఇలాంటివ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. ఇలాంటి వ్యాఖ్యలుచేస్తే ఊర్కొనేది లేదన్నారు. కార్యక్రమంలో రాజు, నాగేష్, గోపాల్, కార్తీక్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులు



ఎంపికైన విద్యార్థినులతో కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్‌రూరల్, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్ గిరిజన ఆదర్శక్రీడాపాఠశాలలో చదువుతున్న ఎనిమిదిమంది విద్యార్థినులు సత్యభామ, కవిత, నందిని, అనుష, శిరీష, అంజలి, పల్లవి, అలేఖ్య డిసెంబరు1 నుంచి నిజా మాబాద్‌లోజరిగే జూనియర్ బాలికలరాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థినులను కలెక్టర్ వెంకటేష్‌దోత్రే అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జంగు, స్పోర్ట్స్ ఆఫీసర్ మీనారెడ్డి, డీడీ రమాదేవి, ఏటీడీవో చిరంజీవి, ఏసీఎంవో ఉద్దవ్, జీసీ డీవో శకుంతల, కోచ్‌లు అరవింద్, విద్యాసాగర్, తిరుమల్, హెచ్‌డబ్ల్యూవో సాయిబాబా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పదోన్నతి పొందిన అధికారికి సన్మానం

శ్రీరాంపూర్, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): శ్రీరాంపూర్‌లోని ఆర్‌కే న్యూటెక్ గని మేనేజర్‌గా పనిచేస్తున్న స్వామిరాజుకు డీజీఎంగా పదోన్నతి రావడంతో ఆయనను ఐఎన్‌టీయూసీ పిట్ కార్యదర్శి మహేందర్ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో ఏరియా ఉపాధ్యక్షుడు శంకర్‌రావు, ఐఎన్‌టీయూసీ ఏరియా సహాయ కార్యదర్శి బి. కిషన్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సొంతింటి కలను సాకారం చేయండి

● ప్రభుత్వానికి ఐఎన్‌టీయూసీ వినతి

మందమర్రిటౌన్/శ్రీరాంపూర్, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): సింగరేణి ఉద్యోగుల సొంతింటి కలను సాకారం చేయాలని ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్, కనీస వేతనాల సలహా మండలి ఛైర్మన్ బి జనక్‌ప్రసాద్ కోరారు. ఈ మేరకు ఆయన ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రాలు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పెర్క్స్‌పై ఆదాయపు పన్ను మాఫీ చేయాలని, మెడికల్‌బోర్డుకు దరఖాస్తు చేసుకునేందుకు ఉద్యోగికి రెండేళ్ల సర్వీసు ఉండాలనే ఎత్తివేయాలని, నైనీలో 800మెగావాట్ల 3సూపర్‌పవర్ సోనిక్‌ప్రాజెక్టులను చేపట్టాలని విన్నవించినట్లు తెలిపారు. కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్, ఐఎన్‌టీయూసీ కేంద్రకమిటీ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య ఏరియా నాయకులు రాంశెట్టి నరేందర్,అన్ని ఏరియాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఆధునిక సాంకేతికతతో ప్రమాదాలను నివారించాలి

శ్రీరాంపూర్, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): ఆధునిక సాంకేతికతతో ప్రమాదాలను నివారించాలని డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ(మైనింగ్) ఇన్‌స్పెక్టర్ ప్రేమ్ కుమార్ అన్నారు. గురువారం ఆయన బెల్లంపల్లి, రామగుండం రీజియన్ల పరిధిలోని రక్షణాధికారులతో శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలో రక్షణపై సమీక్ష నిర్వహించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఉద్యోగులకు రక్షణ సూత్రాలను ఎప్పటికప్పుడు తెలియపర్చాలని, శిక్షణ అందించాలని అన్నారు.

స్ట్రక్చర్ సమావేశంలో పలు అంశాలపై అంగీకారం



సమావేశంలో పాల్గొన్న నాయకులు

శ్రీరాంపూర్, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): కొత్తగూడెంలో గురువారం జరిగిన 50వ స్ట్రక్చర్ సమావేశంలో యాజమాన్యానికి, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నడుమ పలుఅంశాలపై ఏకాభిప్రాయం కుదిరింది. ఆయా అంశాలపై యూనియన్ రాష్ట్రఅధ్యక్షుడు విసీతారామయ్య వివరించారు.

✓ మైనింగ్‌స్టాఫ్, సూపర్‌వైజర్స్, ట్రేడ్స్‌మెన్, ఈపీఆపరేటర్లు మెడికల్ అండ్‌ఫిట్ అయితే వారికి సూటబుల్ జాబ్ ఇవ్వాలని కోరగా, మైనింగ్ టెక్నికల్ సూపర్‌వైజర్లకు సూటబుల్ జాబ్‌ఇచ్చేందుకు ఒప్పుకోగా, ట్రేడ్స్‌మెన్, ఈపీ ఆపరేటర్ల విషయంపై సీఎండీతో జరిగే సమావేశంలో చర్చిస్తామని యాజమాన్యం పేర్కొన్నది.

✓ డిస్మిస్ అయిన జేఎంఈటీలు అందరిని తిరిగి జేఎంఈటీలుగా తీసుకోనున్నారు. మిగతా డిస్మిసల్ ఉద్యోగుల విషయంలో కమిటీ వేసి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

✓ ప్రస్తుతం ప్రైవేటువారితో నిర్వహిస్తున్న క్యాంటీన్లను కంపెనీ ఆధ్వర్యంలో నడపడానికి అంగీకరించారు. క్వాలిటీ, క్వాంటిటీ పెంచేందుకు, కాంట్రాక్టు కార్మికులకు కూడా సదుపాయం కల్పించేందుకు ఒప్పుకున్నారు.

✓ ఈపీ ఆపరేటర్లకు డీనుంచిసీ, సీనుంచి బీగ్రేడ్ ఖాళీలతో సంబంధం లేకుండా టైం బౌండ్ పదోన్నతులు ఇవ్వడానికి అంగీకరించారు.

✓ గతంలో రెండువేల ర్యాంకువరకున్న ఉద్యోగుల పిల్లలకు ఉపకార వేతనాలు ఇవ్వగా, ఇప్పుడు ఎనిమిదివేల ర్యాంకు వరకు ఇవ్వడానికి ఒప్పుకున్నారు.

✓ శ్రీరాంపూర్ ఓసీపీ, సీఎస్‌పీలను వేరుచేసి ఉద్యోగులకు ఇన్సెంటివ్ ఇవ్వడానికి అంగీకరించారు.

✓ వేజ్‌బోర్డులోలేని 11అలవెన్సులను పెంచేందుకు అంగీకరిం చారు.

✓ కొత్తగాఇన్సెంటివ్‌లు ఇవ్వడానికికమిటీ వేసేందుకు ఒప్పందం కుదిరింది.

✓ ఎస్-1 తీసివేసేందుకు ఆడిట్ బోర్డు అనుమతి తీసుకొని అమలు చేయనున్నారు.

✓ మారుపేర్లు, విజిలెన్స్, పెండింగ్ డిపెండెంట్ కేసులు వచ్చే నెల సీఎండీతో జరిగే స్ట్రక్చర్ సమావేశంలో చర్చించనున్నారు.

✓ ట్రేడ్స్‌మెన్లకు జురిడిక్షన్ అమలు చేసేందుకు సర్కిల్ ఇవ్వనున్నారు. హెల్పర్లను అందించే విషయమై సీఎండీతో జరిగే స్ట్రక్చర్ సమావేశంలో చర్చించనున్నారు.

✓ క్యాడర్ స్కీములను మూడు నెలల్లో పరిష్కరించడానికి అంగీకారం కుదిరింది.

✓ డిసెంబర్‌నుంచి మార్చివరకు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వాలని యూనియన్ డిమాండ్ చేయగా, యాజమాన్యం అంగీకరించింది. ఈ సమావేశంలో యూనియన్ ప్రధానకార్యదర్శి కొరిమిరాజ్‌కుమార్, నాయకులు మిరియాల రంగయ్య, కె సారయ్య, కె వీరభద్రయ్య, వైవీ రావు, వంగ వెంకట్, రామ్‌గోపాల్ పాల్గొన్నారు.

ఇంజనీరుకు ఆర్కే5 ఉద్యోగుల ఆత్మీయ వీడ్కోలు

శ్రీరాంపూర్, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): శ్రీరాంపూర్‌లోని ఆర్కే5గనిలో సుదీర్ఘంగా సేవలందించి కొత్తగూడెంలోని కార్పొరేట్ కార్యాలయానికి బదిలీపైవెళ్తున్న డీవైఎస్ఈ రాధాకృష్ణను గని ఉద్యోగులు గురువారం ఘనంగా వీడ్కోలు పలికారు. 2009లో కార్పొరేట్‌లో జేఈటీగా ఉద్యోగం పొంది 2010లో ఆర్కే5గనికి బదిలీపై వచ్చారు. అసిస్టెంట్ ఇంజనీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా గనిబాధ్యతల్లో క్రియాశీలకంగా వ్యవ హరించారు. తిరిగి కార్పొరేట్ కార్యాలయానికి డీవైఎస్ఈగా బదిలీపై వెళ్లడంపై ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గనిమేనేజర్ సుధీర్‌కుమార్ ఝా, రక్షణాధికారి రాందాస్, అసిస్టెంట్ మేనేజర్ శివయ్య, ఉద్యోగులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి ఏరియాలో పర్యటించిన జీఎం

రెబ్బెన, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): బెల్లంపల్లి రీజియన్ జీఎం(క్వాలిటీ)సుశాంత్‌సాహా గురువారం ఏరియాలో పర్యటించారు. మొదటిసారి ఏరియాకు వచ్చినసందర్భంగా బెల్లంపల్లిఏరియా జీఎం శ్రీనివాస్ అధికారులతో కలిసి ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం ఓసీపీ, సీహెచ్‌పీని సందర్శించారు. కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం రాజమల్లు, ఏరియాసెక్యూరిటీ అధికారి ఉమాకాంత్, డీజీఎం(ఐఈడీ) ఉజ్వల్‌కుమార్ బెహర, క్వాలిటి ఇన్‌చార్జీ గోమాస రవి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల కాలనీలను అభివృద్ధి చేయాలి

మందమర్రిటౌన్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): మందమర్రి ఏరియాల్లోని కార్మికుల కాలనీల్లో అభివృద్ధిపనులను చేపట్టాలని ఏఐటీయూసీ బ్రాంచ్‌కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఇటీవల కార్మికుల కాలనీల్లోని సమస్యలను ఏరియా జీఎం దృష్టికి తీసుకువెళ్లామన్నారు. అధికారులు కార్మిక కాలనీల్లో పర్యటించి అభివృద్ధి పనులను చేపట్టాలన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో కొర్రీలు

5వ పేజీ తరువాయి

నత్తనడక కొనుగోళ్లు....

వానాకాలం సీజన్‌కు సంబంధించి జిల్లాలో కొనుగోలు కేంద్రాలు దాదాపు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసినప్పటికీ ధాన్యం కొనుగోళ్లు నత్తనడక నడుస్తున్నాయి. ఈ సీజన్‌లో జిల్లాలో 1,60,605 ఎకరాల్లో 3,68,140 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. అందులో ప్రైవేటులో అమ్మకాలు, పంట నష్టాలు పోను కనీసం 2 లక్షల మెట్రిక్ టన్నుల వరకు ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించాల్సి ఉంటుంది. జిల్లాలో 326 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు లక్ష్యం కాగా, ఇప్పటి వరకు 315 కేంద్రాలు ఏర్పాటు చేశారు. వాటి ద్వారా 3423 మెట్రిక్ టన్నులు దొడ్డురకం, 105 మెట్రిక్ టన్నుల సన్న ధాన్యాన్ని కొను గోలు చేశారు. అలాగే 195 మంది రైతులకు రూ. 2 కోట్ల 98 లక్షలను బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. కాగా జిల్లాలో వరికోతలు ముమ్మరంగా సాగుతుండగా, మరో వారంరోజుల్లో జిల్లా అంతటా పూర్తిస్థాయిలో కోతలు ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

బోనస్‌పై అవగాహన లేమి....!

సన్నరకం ధాన్యంపై ప్రభుత్వం క్వింటాల్‌కు రూ. 500 బోనస్ ప్రకటించింది. బోనస్ వానాకాలం పంటకు వర్తింపజేస్తుండగా, యాసంగిపై రైతుల్లో సందేహాలు నెలకొన్నాయి. ఈ విషయమై అధికారులు అవగాహన కల్పించడం లేదు. ప్రభుత్వం చెబుతున్న సన్నాల్లోనూ అనేక రకాలు ఉన్నట్లు రైతులు పేర్కొంటున్నారు. వాటిపై అవగాహన కల్పించాల్సి ఉండగా, ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడంతో ఏ రకం సాగు చేయాలో అయోమయంలో రైతులు ఉన్నారు. జిల్లాలోని భూముల తత్వం, రైతులకు గిట్టుబాటు అయ్యే విధంగా విత్తనాలు వేయడంపై ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించాల్సి ఉండగా అవి కానరావడం లేదు. యాసంగి సీజన్‌లోనైనా సన్నరకాలపై అవగాహన కల్పించాలని జిల్లాలోని రైతులు కోరుతున్నారు.

తేమ విషయంలో సడలింపు ఇవ్వాలి



వాతావరణం చల్లగా ఉండటం వల్ల గాలిలో తేమ శాతం అధికంగా ఉంటుంది. ధాన్యాన్ని ఆరబెట్టినా తేమ తగ్గడం లేదు. ప్రభుత్వం నిర్ణయించిన మేరకు 17 శాతం లోపు తేమ నిబంధన ఇబ్బందికరంగా ఉంది. ప్రైవేట్ మార్కెట్‌లో తేమ శాతం 20 పైన ఉన్నా ధాన్యం తీసుకుంటున్నారు. కొనుగోలు కేంద్రాల్లో కూడా 19 శాతం వరకు అనుమతించాలి. లేనిపక్షంలో వాతావరణం మార్పుల కారణంగా రైతులకు నష్టం వాటిల్లుతుంది.

- రాజమౌళి, గుడిపేట

క్రీడా సమాచారం

రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో సత్తాచాటాలి



ఎంపికైన క్రీడాకారులతో అసోసియేషన్ అధ్యక్షుడు, సభ్యులు

మంచిర్యాల అర్బన్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో జిల్లా జట్టు క్రీడాకారులు రాణించాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు గోనె శ్యాంసుందర్‌రావు అన్నారు. నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్‌లో శుక్రవారం నుంచి జరగనున్న పోటీల్లో పాల్గొనేందుకు జిల్లా నుంచి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జూనియర్ బాలికల జట్టు గురువారం బయలుదేరింది. అసోసియేషన్ అధ్యక్షుడు మాట్లాడుతూ ఈ యేడాది సబ్ జూనియర్స్, సీనియర్స్ విభాగంలో జట్టు ప్రతిభ కనబర్చి మొదటి స్థానాన్ని కైవసం చేసుకొని విజయకేతాన్ని ఎగురవేసిందని, జూనియర్ బాలికల జట్టు రాష్ట్రస్థాయి పోటీల్లో మొదటి స్థానం సాధించి క్రీడాపతాకాన్ని ఎగురవేయాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కనపర్తి రమేష్, కోశాధికారి అలుగువెల్లి రమేష్‌లతో కలిసి జట్టు సభ్యులకు క్రీడా దుస్తులను అందజేశారు. కోచ్ సునార్కర్ అరవింద్, జాతీయ స్థాయి రెఫరీలు సాయి, రాజశేఖర్, ప్రవీణ్, పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి



విద్యార్థిని అభినందిస్తున్న ఏసీపీ రవికుమార్

బెల్లంపల్లి, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఏసీపీ రవికుమార్ సూచించారు. జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైన తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ విద్యార్థిని గురువారం ఏసీపీ అభినందించారు. ఏసీపీ మాట్లాడుతూ క్రీడల వల్ల నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ వస్తుందని తెలిపారు. క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్ ఉంటుందని పేర్కొన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు వామన్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందించిన సీఐ



ఆర్థిక సహాయం అందిస్తున్న సీఐ

మందమర్రిటౌన్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): మందమర్రి మోడల్ స్కూల్ విద్యార్థి ఆశిష్ జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక కాగా మందమర్రి సీఐ శశిధర్‌రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్‌లు గురువారం ఆర్థిక సహాయం అందించారు. ఈ నెల 30 నుంచి జమ్ముకాశ్మీర్‌లో జరిగే పోటీల్లో పాల్గొని మంచి ప్రతిభ కనబర్చాలని విద్యార్థికి సూచించారు. క్రీడా సామాగ్రి కోసం విద్యార్థికి ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు.

రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్టుకు ఎంపిక

మందమర్రిరూరల్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): మందమర్రి ఆదర్శ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి టాలెంటు టెస్టుకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ సారాతస్లీమ్ గురువారం తెలిపారు. జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ టాలెంటు టెస్టులో యు.శారద, ఎస్.శారద, శౌర్యతేజలు ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారన్నారు.

మహిళల ఆర్థిక బలోపేతమే లక్ష్యం..

- నూతన స్వయం సహాయక సంఘాల ఏర్పాటు
- ఇక ప్రతీ మహిళకు సంఘంలో సభ్యత్వం
- రూ. 10 లక్షల బీమా సౌకర్యం
- డిసెంబరు 9వరకు స్పెషల్ డ్రైవ్
- నూతన సభ్యులకు బొట్టు పెట్టి ఆహ్వానం



నెన్నెల మండలం గుండ్లసోమారంలో నూతనంగా ఏర్పాటైన అన్నపూర్ణ ఎస్‌హెచ్‌జీ



యువతికి బొట్టి పెట్టి ఎస్‌హెచ్‌జీ లోనికి ఆహ్వానిస్తున్న గ్రామైక్య సంఘం సభ్యులు

నెన్నెల, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): మహిళా శక్తిని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ప్రతీ మహిళను స్వయం సహాయక సంఘంలో సభ్యురాలిగా చేర్చాలని సర్కారు నిర్ణయించింది. ఇందులో భాగంగా నూతన సంఘాలు ఏర్పాటు చేసి అర్హులైన వారిని చేర్చుకునే కార్యక్రమం జిల్లాలో చురుగ్గా కొనసాగుతోంది. రాష్ట్ర గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆదేశాల మేరకు గతంలో ఏ సంఘంలో కూడా సభ్యులు కాని మహిళలకు కొత్త గ్రూపులో అవకాశం కల్పిస్తున్నారు. ఇప్పటికి సభ్యత్వం లేని వారిని గుర్తించి, వారి ఇంటికి వెళ్లి బొట్టు పెట్టి మరీ సంఘం లోనికి ఆహ్వానిస్తున్నారు. సంఘంలో చేరితే కలిగే ప్రయోజనాల గురించి వివరిస్తున్నారు. వెంటనే సంఘంలో చేర్చుకొని నూతన వ్యక్తిగత పాసుపుస్తకం అందజేస్తున్నారు. ఇప్పటికి జిల్లాలో 15,023 సంఘాల్లో 1,58,400 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు.

● ఇందిరా మహిళా శక్తి సంబురాలు

జిల్లాలో ఇందిరా మహిళా శక్తి సంబురాలు కొనసాగుతున్నాయి. ఈ నెల 14న సంబురాలు ప్రారంభం కాగా డిసెంబరు 9వరకు కొనసాగుతాయి. ఇందులో భాగంగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి వారు రుణాలు పొంది ఆర్థికంగా లబ్ధి పొందిన తీరుపై వివరిస్తున్నారు. ఆర్థిక పురోగతి సాధించిన సంఘాల అధ్యక్షకార్యదర్శులను సన్మానిస్తున్నారు. రుణ, ప్రమాద బీమా, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు, యునిఫాంల తయారీ, డ్వాక్రా బజార్ ఏర్పాటు, నాటు కోళ్ల, పాడి పరిశ్రమ, ఇతర జీవనోపాధి యూనిట్లు, ఎఫ్‌పీవోల నిర్వహణ తదితరాలపై అవగాహన కల్పిస్తున్నారు.

● కొత్త సంఘాల నిర్మాణం

మహిళా శక్తి సంబురాల్లో భాగంగా నూతన సభ్యత్వ నమోదు, కొత్త సంఘాల ఏర్పాటును ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నారు. డిసెంబరు 9 వరకు కొత్త సంఘాల నిర్మాణం పూర్తి చేసేలా పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్)ప్రత్యేక కార్యచరణ చేపట్టింది. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న 18 సంవత్సరాలు దాటిన మహిళలను గుర్తించేందుకు ఓటరు జాబితా ఆధారంగా ఎంపిక చేస్తున్నారు. గతంలో సంఘంలో ఎందుకు చేరలేదనే అంశాలను ఆరా తీస్తున్నారు. పది మందితో ఏర్పాటు చేసిన నూతన సంఘానికి ఆరు నెలల తర్వాత సంఘం పొదుపుతో బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరు చేస్తామని వివరిస్తున్నారు. అనంతరం వాయిదా పద్ధతిలో కిస్తీలు చెల్లిస్తే రుణాన్ని పెంచనున్నారు. బ్యాంకు రుణాలతో పాటు పావలా వడ్డీతో స్త్రీనిధి రుణాలు ఇస్తారు. దీంతో మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోగలుగుతారని, వ్యాపార రంగాల్లో రాణించవచ్చని చెబుతున్నారు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన రూ.10 లక్షల ప్రమాద, రుణ బీమా సౌకర్యంపై వివరిస్తున్నారు.

● బొట్టు పెట్టి.. ఆహ్వానం..

గ్రామాల్లో బీఎల్‌వోల సహకారంతో ఓటరు జాబితాను పరిశీలిస్తున్నారు. సంఘాల్లో లేని సభ్యుల వాస్తవస్థితి తెలుసుకుంటున్నారు. సంఘంలో చేరేందుకు అన్ని అర్హతలు ఉన్న వారికి బొట్టు పెట్టి సంఘంలోనికి ఆహ్వానిస్తున్నారు. వారి వివరాలను సెర్ప్ పోర్టల్‌లో నమోదు చేసి, ఎస్‌హెచ్‌జీల్లో లేని వారిని గుర్తించి వారికి సంఘాలపై అవగాహన కల్పిస్తున్నారు. నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మండల స్థాయిలో సీసీ, ఏపీఎంలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

● బీమా ధీమా

మహిళా సంఘాల సభ్యులకు ఉచితంగా రుణ బీమా, ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించింది. రుణం పొందిన మహిళ అనుకోకుండా మృతి చెందితే కుటుంబ సభ్యులపై ఆర్థికభారం పడకుండా బీమా ఆదుకుంటుందని అధికారులంటున్నారు. స్త్రీనిధిద్వారా ఒకటి, బ్యాంకు లింకేజీ ద్వారా మరో బీమా పథకాలు ఉన్నాయి. ప్రభుత్వమే ప్రీమియం చెల్లిస్తుంది. సంఘం సభ్యులైన 18 నుంచి 60 ఏళ్ల లోపు మహిళలు చనిపోతే రూ.10 లక్షలు వస్తాయి. రుణ బకాయి ఉంటే మాఫీ చేస్తారు. వంద శాతం వైకల్యం కలిగినా పూర్తి కవరేజీ లభిస్తుంది. 50 శాతం వైకల్యానికి రూ. 5 లక్షలు ఇస్తారు.

● ప్రతి సభ్యురాలికి వ్యక్తిగత పాస్‌బుక్

మహిళా సభ్యులు వ్యక్తిగత పాస్ పుస్తకం కలిగి ఉండటాన్ని తప్పనిసరి చేశారు. ప్రతీ ఎస్‌హెచ్‌జీ మహిళా సభ్యురాలికి వ్యక్తిగత పాస్‌బుక్ అందివ్వనున్నారు. సభ్యురాలి పేరు, సంఘంలో చేరిన తేది, ఆధార్ నంబరు. పుట్టిన తేది, వయసు, కులం, రేషన్ కార్డు నంబరు, ఉపాధిహామి జాబ్‌కార్డు నంబరు, సెవింగ్స్ ఖాతా నంబరు, బ్యాంకు పేరు, ఆర్‌ఎల్‌ఎం ఐడీ నంబరు, లోన్ ఐడీ నంబరు, నామినీ పేరు, అడ్రస్, మొబైల్ నంబరు తదితర వివరాలతో కూడిన వ్యక్తిగత పాసు పుస్తకాన్ని ఇవ్వనున్నారు. ఇందులో ప్రతీనెల పొదుపు రూపాయలు, ఈ నెల చెల్లించిన మొత్తం, వచ్చిన వడ్డీ, పొదుపు వడ్డీ కలిపి వివరాలను పొందుపరిచి సభ్యులకు అందజేస్తారు.

న్యూస్ బాక్స్

జూట్ బ్యాగుల తయారీపై శిక్షణ

జన్నారం, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): జన్నారంలోని మండల సమాఖ్య కార్యాలయంలో ఆర్ఎస్ఈటీఐ ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులకు గురువారం 35 మందికి జూట్ బ్యాగ్‌ల తయారీపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి డీఆర్‌డీవో కిషన్ మాట్లాడారు. జూట్ బ్యాగుల తయారీ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు ఉపాధి కల్పిస్తామన్నారు. ఈ శిక్షణను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. తహసీల్దార్ రాజమనోహర్‌రెడ్డి, ఎంపీడీవో శశికళ, ఆర్ఎస్ఈటీఐ సంస్థ డైరెక్టర్ మహ్మద్‌గౌస్, జేడీఎం రాంచందర్, ఏపీఎం బుచ్చన్న,మండల సమాఖ్య అధ్యక్షురాలు స్వప్న, ట్రైనర్‌లు ఆశన్న, రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రేపు సీనియర్స్ మహిళల కబడ్డీ ఎంపిక పోటీలు

శ్రీరాంపూర్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): సీనియర్స్ మహిళల కబడ్డీ ఎంపిక పోటీలు శనివారం శ్రీరాంపూర్‌లోని ప్రగతి మైదానంలో నిర్వహించనున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ బాధ్యులు చంద్రశేఖర్, కార్తీక్, రాంచందర్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన వారు పీఈటీ సదానందంకు రిపోర్టు చేసి రిజిస్ట్రేషన్ ఫీజు వంద రూపాయలు, ఆధార్‌కార్డు జిరాక్స్, ఒక పాస్‌పోర్ట్ ఫొటో అందించాలని సూచించారు. ఎంపికైన జిల్లా జట్టు వచ్చే నెల 7వ తేదీ నుంచి 10వ తేదీ వరకు హైదరాబాద్‌లోని 71వ రాష్ట్రస్థాయి మహిళల కబడ్డీ పోటీలలో పాల్గొంటుందని పేర్కొన్నారు. వివరాలకు 9849124856 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

పోస్టర్ల విడుదల



పోస్టర్లు విడుదల చేస్తున్న ఎస్ఐ

మందమర్రిటౌన్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సీఈఆర్ క్లబ్‌లో డిసెంబరు 2న జరిగే బాల ప్రతిభ కళోత్సవ్ రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీల పోస్టర్లను పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఎస్ఐ రాజశేఖర్ విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ కళల ద్వారానే ప్రజలు చైతన్యవంతమవుతారని తెలిపారు. కార్యక్రమంలో పోటీల నిర్వాహకుడు చునార్కర్ రాంబాబు, ప్రోగ్రాం ఇన్‌చార్జీ శేఖర్, రమేష్ పాల్గొన్నారు.

మేదరిపేటలో అనుమతి లేని వెంచర్లు

హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ

దండేపల్లి, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మేదరిపేటలో-ముదాపూర్ గ్రామ సమీపంలో, మామిడిపల్లి వైపు అక్రమ వెంచర్లు ఏర్పాటు చేసి ప్లాట్లు అమ్ముతున్నారన్నారు. దీంతో గ్రామ పంచాయతీ అధికారులు మేదరిపేట గ్రామ పంచాయతీ పరిధిలోని పలుచోట్ల హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. అనుమతులు లేని వెంచర్లలో స్థలాలు కొనుగోలు చేయవద్దని, కొనుగోలు చే స్తే ఎటువంటి అనుమతులు మంజూరు చేయమని అధికారులు బోర్డులు, ఫ్లెక్సీల ద్వారా హెచ్చరికలు జారీ చేశారు. కొందరు వ్యవసాయ భూములను ఇండ్ల స్థలాలుగా విక్రయిస్తున్నారు. వాటికి నాలా కన్వర్షన్ కూడా చేయకుండా స్థలాలను విక్రయించడంతో కొనుగోలు చేసిన వారు వాటిలో ఇండ్లు నిర్మించుకోవాలంటే పంచాయతీ నుంచి ఎలాంటి అనుమతులు ఇవ్వడం లేదు. వ్యవసాయ భూమిని ఇంటి నిర్మాణం కోసం కొనుగోలు చేసిన వారు, మళ్లీ నాలా కన్వర్షన్ కోసం తహసీల్దార్ కార్యాలయం చుట్టు తిరగాల్సి వస్తోంది. అక్రమ వెంచర్లలో స్థలాలు కొని ఇబ్బందులు పడవద్దని, హెచ్చరికలను పరిగణలోకి తీసుకొని కొనుగోలు చేయాలని అధికారులు సూచిస్తున్నారు.



వెంచర్ల వద్ద ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ ఎంపిక పోటీలు



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులతో నిర్వహకులు

బెల్లంపల్లి, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : పట్టణం లోని ఎఎంసీ క్రీడా మైదానంలో గురువారం అండర్ 17 రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ ఎంపిక పోటీలు నిర్వహించారు. పోటీలను జిల్లా స్కూల్‌గేమ్స్ ఆధ్వర్యంలో నిర్వహిం చగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి 150 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారు. పోటీల్లో ఎంపికైన క్రీడాకారులు డిసెంబరు 7, 8, 9 తేదీల్లో ఆర్మూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని జిల్లా ఎస్‌జీఎఫ్ సెక్రటరీ ఫణిరాజ, సీనియర్ పీడీ గోపాల్ తెలిపారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి



సమావేశంలో పాల్గొన్న నాయకులు

నస్పూర్, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): ప్రజల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(ఆర్‌పీఐ) రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ అన్నారు. జిల్లా అధ్యక్షుడు కారుకహరి శ్రీనివాస్ అధ్యక్షతన నస్పూర్-శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో గురవారం ఆర్‌పీఐ జిల్లా సదస్సు నిర్వహించారు. శివరాజ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లాలో అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన కార్మికులు ఇక్కడికి వలస వస్తుండడంతో స్థానిక కార్మికులకు ఉపాధి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులు, ప్రజలను ఇబ్బందులకు గురి చేసిందని ఆరోపించారు. వెంటనే ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కరించి వారిని ఆదుకోవాలని కోరారు. ఆర్‌పీఐ ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ జె. అపర్ణ, పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మొగురం మిరియా, జిల్లా అధ్యక్షురాలు లలిత, ప్రధాన కార్యదర్శి మేడి స్వాతి, మండల అధ్యక్షురాలు తల్లండి కవితా బాయి, ఎగ్గిడి సుస్మిత, జాడి సునీత, పాల్గొన్నారు.

డాటా ఎంట్రీ పేరుతో బెదిరింపులు సరికాదు



మాట్లాడుతున్న తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నాయకులు

కోటపల్లి, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): పాఠశాల విధులు ముగిసిన అనంతరం సాయంత్రం 4 గంటలకు మండల పరిషత్ కార్యాలయాలకు వచ్చి కుల గణన సర్వేకు సంబంధించి డాటా ఎంట్రీ విధులు నిర్వహించాలని అధికారులు ఉపాధ్యాయులను బెదిరించడం మానుకోవాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు సయింపు శ్రీనివాస రావు పేర్కొన్నారు. గురువారం దేవులవాడ పాఠశాలలో ఆయన మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను ప్రభుత్వం నెల రోజులుగా సర్వే పేరుతో పాఠశాలలకు దూరం చేసిందన్నారు. సెలవుదినాల్లో కూడా ఉపాధ్యాయులు సర్వే చేశారని, వారికి గౌరవ వేతనం, సీసీఎల్‌లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. భూమయ్య, లింగయ్య, గోపిచందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభానికి అల్లుకున్న తీగలు



దండేపల్లి, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): నెల్కివెంకటాపూర్-చింతపల్లి వెళ్లే రోడ్డు పొలాల పక్క ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ స్తంభానికి తీగలు అల్లుకొన్నాయి. దీంతో గాలి వీచినప్పుడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని రైతులు పేర్కొన్నారు. ఇప్పటికైన విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ స్తంభానికి అల్లుకున్న తీగను తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఆదివాసీలపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి

ఆసిఫాబాద్, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): ఆదివాసీలపై అక్రమంగా పెట్టిన కేసులు ఎత్తివేయాలని ఆదివాసీహక్కుల పోరాటసమితి తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు కోవ విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. జిల్లాకేంద్రంలో గురువారం ఆయన మాట్లాడుతూ జైనూరు ఘటనలో ఆదివాసీలపై పెట్టిన అక్రమ కేసులను తక్షణంఎత్తివేయాలని డిమాండ్‌చేశారు. లేనిపక్షంలో ఆదివాసీలందరం జైల్‌భరో కార్యక్రమం చేస్తామన్నారు. ఆయన వెంట నాయకులు మారుతి, భాస్కర్, సంజీవ్, అరుణ్‌కుమార్, భీంరావు తదితరులు ఉన్నారు.

ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిసారించాలి: కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): ప్రజలఆరోగ్యంపై వైద్యులు, సిబ్బంది ప్రత్యేకదృష్టి సారించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో అదనపుకలెక్టర్ దీపక్‌తివారితో కలిసి జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వైద్యులు, సూపర్‌వైజర్లు, ఆరోగ్యకార్యకర్తలతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలకు వచ్చే ప్రజల ఆరోగ్యంపై వైద్యులు, సిబ్బంది ప్రత్యేకదృష్టి సారించాలని, సమయపాలన పాటించాలని తెలిపారు. తమపరిధిలోని గర్భిణుల వివరాలు, నిర్వహించాల్సిన పరీక్షలు, అవసరమైన మందులు, పోషకాహారం అందించాలని, బాలింతలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. రక్తహీనతతో బాధపడే గర్భిణులు, బాలింతలకు సకాలంలో వైద్యం అందించాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో వైద్యసిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు. జిల్లాలో క్షయ, కుష్టు, మలేరియా, ఫైలేరియా వంటి వ్యాధులు విస్తరించకుండా నిరోధించేందుకు వైద్యాధికారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. అనంతరం జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలవారీగా వైద్యసిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసుకొని సమీక్షలు నిర్వహించుకోవాలని, ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించే విధంగా కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ ప్రవీణ్‌రెడ్డి, వైద్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం వడ్డించాలి..

ఆసిఫాబాద్‌రూరల్: విద్యార్థులకు మెనూప్రకారం మధ్యాహ్నభోజనం వడ్డించాలని కలెక్టర్ వెంకటేష్‌దోత్రే అన్నారు. గురువారం మధ్యాహ్నం జిల్లాకేంద్రంలోని జన్కాపూర్ జడ్పీఉన్నతపాఠశాలను ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం వంటకాలను పరిశీలించారు. నిత్యం మెనూ ప్రకారం పిల్లలకు భోజనం పెట్టాలని ఆదేశించారు. లేదంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉపాధ్యాయు లకు, వంటవారికి పలు సూచనలు చేశారు.

జాతీయ సాధనసర్వే పరీక్షలో ఇన్వెస్టిగేటర్ల పాత్ర కీలకం



కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఈవో

ఆసిఫాబాద్ రూరల్, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): జిల్లావిద్యాశాఖ ఆధ్వర్యంలో రాజేంద్ర ప్రసాద్ బీఎడ్‌కాలేజ్, ముదిగుంట సూర్యమ్మ బీఎడ్‌కాలేజ్‌కు చెందిన ఛాత్రో ఉపాధ్యాయులకు జాతీయసాధన సర్వే-2024కు సంబంధించిన ఫీల్డ్ ఇన్వెస్టిగేట్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ ప్రతి ఫీల్డ్‌ఇన్వెస్టిగేటర్ డిసెంబరు4న నిర్వహించే జతీయ సాధన సర్వేకు ఖచ్చితంగా హాజరుకావాలన్నారు. ప్రతిపాఠశాలకు సంబంధించిన పాఠశాల ప్రశ్నావళి, ఉపాధ్యాయుల ప్రశ్నావళిముఖ్యంగా విద్యార్థుల అచీవ్మెంట్ పరీక్షకు సంబంధిం చిన ఓఎంఆర్‌లో ఎలాంటి తప్పిదాలు లేకుండా విద్యార్థులు నింపేలా చూడాలని సూచించారు. పరీక్షరోజు ఉదయం 8 గంటలకే పాఠశాలకు చేరుకోవాలని, ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు జాతీయసాధన సర్వేపరీక్ష నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో క్వాలిటీ కోఆర్డినేటర్ శ్రీనివాస్, ఉమ్మడిపరీక్షల విభాగం కార్యదర్శి వెంకటేశ్వరస్వామి, ఆర్పీలు శాంతికుమార్, భరత్‌రావు, ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

జిల్లా రైస్‌మిల్లర్ల సంఘం నూతన కార్యవర్గం



రైస్ మిల్లర్ల నూతన కార్యవర్గం

కాగజ్‌నగర్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): జిల్లా రైస్ మిల్లర్ల నూతనకార్యవర్గం గురువారం ఏర్పాటైంది. అధ్యక్షుడిగా చిలువేరు సత్యనారాయణ, ప్రధానకార్యదర్శిగా వెంకటేశ్వర్, కోశాధికారిగా బోనగిరి రామాకాంత్, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా రత్నం రావూజీ, ఉపాధ్యక్షులుగా తోట నాగభూషణం, మైలారపు మురళీధర్, సంయుక్తకార్యదర్శిగా తూడురు వెంకటరమణ, సంతోష్ కుమార్ ఎన్నికయ్యారు. స్టేట్‌కమిటీ ఉపాధ్యక్షుడు రేణికుంట్ల శివకుమార్, జాయిం ట్ సెక్రెటరీలు గజ్జల సురేష్, ఈసీ మెంబర్ వెంకటేశ్వర్ తదితరులు నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు.

'రుణమాఫీ హామీని నిలబెట్టుకున్నాం'

జైనూర్, నవంబరు 28,ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం రుణ మాఫీ చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకుందని జైనూర్ మార్కెట్‌కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్ అన్నారు. మార్కెట్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలు క్రమంగా అమలు జరుగుతున్నాయన్నారు. సంక్రాంతిలోపు రైతు లకు రైతు భరోసా అందిస్తుందన్నారు. అనంతరం సిర్పూర్(యు) మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారిని పరామర్శించారు.



చేనులో ఉన్న పత్తి పంట

దిగుబడి ధర లేదు

- తీవ్రంగా నష్టపోతున్న పత్తి రైతు
- మూడేళ్ల క్రితం క్వింటాల్ పత్తి ధర రూ.9వేల పైనే..
- ప్రస్తుతం సీసీఐ ద్వారా మంచి పత్తి ధర రూ.7,521
- ప్రైవేటులో క్వింటాల్‌కు రూ.6,500నుంచి 6,800వరకు..
- అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందిస్తే మేలు..
- వ్యవసాయంపై సన్నగిల్లుతున్న ఆశలు..

చింతలమానేపల్లి, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): ఆరుగాలం కష్టపడి పంటలు పండించిన పత్తి రైతులు చిత్తవుతున్నారు. ఆశించిన స్థాయిలో దిగుబడి లేక. మరోపక్క మద్దతు ధర దక్కకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ధర విషయంలో రైతులు దగా పడాల్సి వస్తోంది. మూడేళ్ల కిందట పత్తి ధర రూ.9వేల పైచిలుకు పలికితే ప్రస్తుతం క్వింటాల్ పత్తి ధర రూ.7వేలు మించడం లేదు. ఇక ప్రైవేటు వ్యాపారులు క్వింటాల్ పత్తికి రూ.6,500 నుంచి 6,800 మాత్రమే చెల్లిస్తున్నారు. సీసీఐ మాత్రం మంచి పత్తి 8శాతం లోపు తేమ ఉన్న దానికి ధర రూ.7,521 చెల్లిస్తామని చెబుతున్నప్పటికీ ఎవ్వరికీ ఆ ధర రావడం లేదు. తేమశాతం పేరిట కొర్రీలు పెడుతూ క్వింటాల్‌కు రూ.40 నుంచి 140 వరకు కోత పెడుతున్నట్లు రైతులు వాపోతున్నారు. భారత పత్తి సంస్థ ఉదాసీన వైఖరితో మూడేళ్లుగా ప్రైవేటు వ్యాపారులు నిర్ణయించిన ధరలో తగ్గుదలలే నమోదవుతున్నాయి. సీసీఐ సగటున 12శాతం తేమ వరకే కొనుగోలు చేస్తోంది. అయితే 8శాతం కంటే పెరిగితే ఒక్కో పాయింట్‌కు రూ.75చొప్పున కోత పడుతుంది. 12తేమ శాతం దాటితే సీసీఐ తిరస్కరిస్తే అది ప్రైవేటులో 7వేలు దాటడం లేదు. దీంతో సీసీఐ, వ్యాపారులు వ్యూహాత్మక కొనుగోళ్లతో పత్తి రైతుల బతుకు కుదేలవుతోంది.

జిల్లాలో 3.5లక్షల ఎకరాల్లో పత్తిపంట సాగు..

జిల్లాలోని 15మండలాల పరిధిలో 3.5లక్షల ఎకరాల్లో పత్తి పంటను రైతులు సాగు చేశారు. ఎకరాకు సుమారుగా 10నుంచి 12 క్వింటాళ్ల దిగుబడి రావాల్సి ఉంది. కానీ వాతావరణ పరిస్థితులు, అతి వృష్టి, అనావృష్టి తదితర కారణాలతో దిగుబడి బాగా తగ్గింది. ఎకరాకు సుమారుగా 5-8 క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వస్తోంది. దీనికితోడు విపరీతమైన ఖర్చులు, ధరలు ఆశించిన స్థాయిలో లేక వ్యవసాయంపై రైతుల ఆశలు సన్నగిల్లుతున్నాయి.

ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందిస్తే మేలు..

ఏడాదికేడాది పత్తిధరల్లో భారీ వ్యత్యాసం ఉండడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. వ్యాపారులు నిర్ణయించిన ధరలే చెల్లుబాటు అవుతుండంతో రైతులకు గుదిబండగా మారుతోంది. దీంతో వ్యాపారులకు కలిసి వస్తోంది. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రైతాంగాన్ని ఆదుకునే విధంగా, మద్దతు ధర దక్కేలా చూడాలని కోరుతున్నారు. ప్రభుత్వాలు, నాయకులు ఈ విషయంలో మౌనం వీడాలని రైతులు, రైతుసంఘాల నాయకులు కోరుతున్నారు.

ఆశించిన స్థాయిలో దిగుబడి లేదు: తిరుపతి, రైతు



నాకున్న రెండెకరాల భూమిలో పత్తి పంట సాగుచేశాను. ఎకరాకు 10క్వింటాళ్ల వరకైనా దిగుబడి వస్తుందనుకుంటే 5-7క్వింటాళ్లు మాత్రమే దిగుబడి వచ్చేలా ఉంది. దీనికితోడు ధర కూడా లేదు. ఖర్చులు విపరీతంగా పెరిగాయి. పెట్టిన ఖర్చులు మాత్రమే వచ్చేలా ఉన్నాయి. ప్రభుత్వాలు మద్దతు ధర పెంచాలి.

పత్తి ధరలు ఇలా..

ఏడాది	ధర(సుమారుగా)
2021-22	9,500
2022-23	8,250
2023-24	7,200
2024-25	7000



సీసీఐ కొనుగోలు చేస్తున్న పత్తి

ఘనంగా ఫ్రెషర్స్ డే



నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

కౌటాల, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని ప్రభుత్వజూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ బాలకృష్ణఅధ్యక్షతన ఫ్రెషర్స్‌డేను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటి, రెండో సంవత్సరం విద్యార్థులు కలిసి ఫ్రెషర్స్‌డేను ఆనందోత్సాహాలతో నిర్వహించారు. విద్యార్థులసాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్నిరంగాల్లో రాణించాలన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కెరమెరి/వాంకిడి, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ నిరుద్యోగయువతీయువకుల కోసం స్వయంఉపాధి బ్యూటీషియన్, మగ్గం వర్క్, కుట్టుమిషన్, సెల్‌రిపేర్, హౌజ్ వైరింగ్, ఫొటోగ్రఫీ, టూవీలర్ బైక్ మెకానిక్‌లలో శిక్షణ కోసం దరఖాస్తులు కోరుతున్న సంస్థ డైరెక్టర్ మహమ్మద్‌గౌస్ తెలిపారు. ఆసక్తిగల నిరుద్యోగులు ఉట్నూర్‌కేబీకాంప్లెక్స్‌లో డిసెంబరు5 లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

బృందాకారత్‌ను కలిసిన నాయకులు

ఆసిఫాబాద్, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యురాలు, మాజీ రాజ్యసభ సభ్యురాలు బృందాకారత్ గురువారం ఆదిలాబాద్ జిల్లాకేంద్రానికి వచ్చిన సందర్భంగా జిల్లానాయకులు ఆమెను కలిశారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చూడాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రవికుమార్, రాజన్న దినకర్, ఆనంద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కులగణన

ఆసిఫాబాద్, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో గురువారం సమగ్ర కుల గణన అధికారులు సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంకటేష్ దోత్రే కుటుంబ సభ్యుల వివరాలు సేకరించారు.

జ్యోతిబాపూలే పాఠశాల సందర్శన

ఆసిఫాబాద్‌రూరల్, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): జిల్లాకేంద్రంలోని మహాత్మజ్యోతిబాపూలే బాలురపాఠశాలను జాయింట్‌సెక్రెటరీ తిరుపతి సందర్శించారు. ఈ సందర్భంగా డైనింగ్ హాల్, స్టోర్‌రూంను పరిశీలించి వాటి నిర్వహణపట్ల దృష్టిసారించాలన్నారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బోధన, బోధనేతర సిబ్బందితో సమావేశమై పాఠశాల లక్ష్యాలను సమన్వయం, సహకారం ద్వారా సాధించడానికి మార్గనిర్దేశం చేశారు.

పెర్సపేన్ ఉత్సవాలను విజయవంతం చేయాలి

సిర్పూర్(యు), నవంబరు 28, (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలో నిర్వహించనున్న పెర్సపేన్ ఉత్సవాలను విజయవంతం చేయాలని సిర్పూకార్ ఆత్రం వంశీయులు ఆత్రం భగ్వంత్‌రావ్ కోరారు. మండలకేంద్రంలో గురువారం మాట్లాడుతూ ఆదివాసులు సంస్కృతి, సాంప్రదాయలను పదిలంగా ఉంచుకునేందుకు అన్నివిధాలుగా చర్యలు తీసుకోవాలన్నారు. రానున్నకాలంలో వాటిని భావి తరాలకు ప్రసరింపజేయాలని కోరారు. ఉత్సవాలకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయని వాటిని విజయవంతం చేసేందుకు సిర్పూర్‌కార్ ఆత్రం వంశీయులు ప్రతిఒక్కరు ముందుకు రావాలని సూచించారు.

విద్యార్థులు భావిశాస్త్రవేత్తలుగా ఎదగాలి: కలెక్టర్



సైన్స్ ప్రాజెక్టులను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

ఆసిఫాబాద్ రూరల్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు భావిశాస్త్రవేత్తలుగా ఎదగాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లాకేంద్రంలోని సెయింట్‌మేరీ ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి ఇన్‌స్పైర్‌మనాక్, 52వ బాలల వైజ్ఞానిక ప్రదర్శన పండుగ అట్టహాసంగా ప్రారంభమైంది. కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎమ్మెల్యే కోవ లక్ష్మి, డీఈవో యాదయ్యతో కలిసి ఆయన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. సైన్స్, గణితం ఇష్టపడి చదివిన వారు తమ సృజనతో నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యలకు త్వరగా పరిష్కారం చూపగలుగుతారన్నారు. నేనుకూడా సైన్స్, గణితంలో వందకు వందమార్కులు తెచ్చుకున్న విద్యార్థి నేనని తెలిపారు. యూపీఎస్సీ ఇంటర్వ్యూలో సైన్స్, గణితం విద్యార్థిగా సమస్యలకు సత్వర పరిష్కారం చూపుతానని సమాధానమిచ్చి ఐఏఎస్‌గా ఎంపికయ్యానని అన్నారు. సమస్యకు పరిష్కారం చూపడం, ఆలోచన చేయడానికి సైన్స్ గణితం ఎంతగానే దోహద పడుతుందని అన్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన వైజ్ఞానిక సదస్సులో భాగస్వాములైన విద్యార్థులు భావిశాస్త్రవేత్తలుగా ఎదిగేలా ప్రతిభ చాటాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర, జాతీయస్థాయిలో మన జిల్లాఖ్యాతిని పెంచాలని సూచించారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి బాధ్యతాయుత పౌరులన్నారు. అనంతరం వారు విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో డిపార్టుమెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఢిల్లీ సీనియర్ అసోసియేట్ శుభదీప్ బెనర్జీ, డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, ప్రిన్సిపాల్ త్రిష్ణ, ఎంఈవో ప్రభాకర్, డీఈవో కార్యాలయ ఎఫ్ఏవో దేవాజీ, ఏసీజీ ఉదయబాబు, ఎంఈవో సుభాష్, ఏసీఎంవో ఉద్దవ్, సైన్స్ అధికారి మధుకర్, వెంకటేశ్వర్లు, యూఏన్ చారి, ఊశన్న తదితరులు పాల్గొన్నారు.



సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థినులు

బాలల చలన చిత్రాల ప్రత్యేక ప్రదర్శన..

ఆసిఫాబాద్: జిల్లాలోని సినిమా థియేటర్లలో బాలల చలనచిత్రాల ప్రత్యేకప్రదర్శన నిర్వహిస్తామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. హోంశాఖ, సీనిగ్లో, చిల్డ్రన్స్ ఫిల్మ్‌సొసైటీ జిల్లాలోని సినిమా థియేటర్లలో బాలల చిత్రాలను ఉదయం 9నుంచి 11గంటల వరకు ప్రత్యేకంగా ప్రదర్శించేందుకు ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. ఆగస్టు1,2024నుంచి సెప్టెంబరు 30, 2025వరకు రాష్ట్రంలోని అన్ని సినిమాథియేటర్లలో ఉదయం 9నుంచి 11గంటలవరకు అనుమతించిన సమయాల్లో పాఠశాలలకు వెళ్లే బాలలకు ప్రదర్శిస్తారని తెలిపారు. ఒక్కో టికెట్‌ధర పట్టణప్రాంతాల విద్యార్థులకు రూ.30, గ్రామీణప్రాంతాల విద్యార్థులకు రూ.25గా నిర్ణయించామన్నారు. తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంఈవోలు టికెట్ల పంపిణీకి అవసరమైనప్పుడు నిర్వాహకులకు సహకరించాలని తెలిపారు.



ఆసిఫాబాద్‌లో నివాళులు అర్పిస్తున్న బీజేపీ నాయకులు



కాగజ్‌నగర్‌లో..



కెరమెరిలో నివాళులు అర్పిస్తున్న మాలి కులస్తులు

మహాత్మా జ్యోతిబాపూలే వర్ధంతి

ఆసిఫాబాద్‌రూరల్/కాగజ్‌నగర్/వాంకిడి/కెరమెరి/చింతలమానేపల్లి/సిర్పూర్(టి)/రెబ్బెన/కౌటాల, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): బడుగు, బలహీనవర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు, సామాజిక ఉద్యమకారుడు, మహాత్మా జ్యోతిబాపూలే వర్ధంతిని జిల్లా కేంద్రంలో, కాగజ్‌నగర్‌లో, మండలాల్లో మాలి సంక్షేమ సంఘంఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన విగ్రహానికి, చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఆసంఘం నాయకులు శంకర్,మారుతి, ఎమ్మార్పీఎస్ నాయకులు కేశవరావు, సోమయ్య, మారుతి, బాబురావు, మాజీఎంపీపీ అరిగెల మల్లికార్జున్, విజయ్, సొల్లులక్ష్మి, మంగ,విశ్రాంత ఉద్యోగులసంఘం అధ్యక్షుడుజయదేవ్, ప్రసాద్‌నర్సింగరావు, నారాయణ, రాజేంద్రప్రసాద్, కిషన్, సర్దార్, సలీం, బీసీఐక్యసంఘర్షణసమితి జిల్లా అధ్యక్షుడు కేసరి అంజనేయులు గౌడ్ పాల్గొన్నారు.



రెబ్బెనలో..



వాంకిడిలో..



చింతలమానేపల్లిలో..



కౌటాలలో..

విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి



కుళ్లిన కోడిగుడ్లు, బూజుపట్టిన ఆలుగడ్డలు

కౌటాల, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): హాస్టళ్లలో చదువు కుంటున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అదనపుకలెక్టర్ దీపక్‌తివారి అన్నారు. గురువారం మండలంలోని మొగడ్‌దగడ్ గిరిజనఆశ్రమ పాఠశాలను తనిఖీచేశారు. రికార్డులను పరిశీలించి చాలారోజులుగా పాఠశాలకు హాజరుకాని విద్యార్థులపై దృష్టి సారించాలన్నారు. ఈ సందర్భంగా ఉడకబెట్టిన కోడిగుడ్లలో కొన్ని కుళ్లిపోయి ఉండడం, ఆలుగడ్డలు బూజుపట్టి ఉండడం, ఉప్పు ప్యాకెట్లపై ఐఎస్ఐమార్క్ లేకపోవడాన్ని గమనించారు. ఉప్పు ప్యాకెట్లను తిరిగి పంపించాలని, కూరగాయలు తాజాగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పలుసమస్యను విద్యార్థులు అదనపుకలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఆయన ప్రభుత్వఆసుపత్రిని తనిఖీచేశారు. రికార్డులను, మందుల నిలువలను పరిశీలించారు. ఆసుపత్రిలో మరోవైద్యాధికారిని నియమించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఆయనవెంట ఏటీడీవో హన్సేన్, ఎంపీడీవో ప్రసాద్, వైద్యాధికారి సుంకన్న తదితరులు ఉన్నారు.

రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి..

సిర్పూర్(టి): ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు అన్నివసతులు కల్పించాలని అదనపుకలెక్టర్ దీపక్‌తివారి అన్నారు. గురువారం మండ లంలోని లోనవెల్లి గ్రామంలో ఐకేపీ ద్వారా నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సన్నరకానికి క్వింటాలుకు రూ.2320తో పాటు రూ.500బోనస్ ఉంటుందన్నారు. రైతుల పట్టాపాసుపుస్తకం, బ్యాంకు అకౌంట్, ఆధార్‌కార్డు వివరాలు నమోదు చేయాలన్నారు. ఆయనవెంట డీఆర్డీఏ ఏపీడీ రామకృష్ణ, ఏపీఎం దుర్గయ్య, సీసీలు, సిబ్బంది ఉన్నారు.